TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్టంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్టవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 58 | 19- 5 - 2024 ఆదివారం | పేజీలు : 6 | వెల.4/-



# బంగాళాఖాతంలో వాయుగుండం

- కోస్తాంధ్రకు అతి భారీ వర్ష సూచన
- ఈ నెల 22 నాటికి ఏర్పడనున్న అల్పపీడనం
- మే 24 నాటికి వాయుగుండంగా మార్పు
- ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షా లు

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నట్టు తెలిపింది. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారుతుందని వివరించింది. ప్రస్తుతం కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించి ఉంది. సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. అదే సమయంలో తమిళనాడులోని ఉత్తర భాగం వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది.

### ఏపీ, తెలంగాణలో భారీ వర్షా లు..

ఈ నేపథ్యంలో, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో మే 23 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ పేర్కొంది. కోస్తాంధ్రతో పాటు, తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు, నైరుతి రుతుపవనాల విషయంలో వాతావరణ శాఖ తియ్యని కబురు అందించింది. నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రంలో ప్రవేశించాయని, ప్రస్తుతం ఇవి చురుగ్గా కదులుతున్నాయని వివరించింది. రేపటికి బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని తెలిపింది.

## కళ్యాణలక్ష్మి పథకానికి
# రూ.725 కోట్లు విడుదల..

### ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,
పేద వర్గాల వివాహ ఖర్చుల చెల్లింపుకు సంబంధించి రూపొందించిన కళ్యాణ లక్ష్మి పథకానికి ప్రభుత్వం రూ. 725 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా కళ్యాణ లక్ష్మి పథకం కింద రూ. లక్ష నగదుతో పాటు తులం బంగారం కూడా అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం




తెలిసిందే. గత ప్రభుత్వం కేవలం రూ. లక్ష నగదు మాత్రమే ఇచ్చేది. కానీ, నగదుకు అదనంగా తులం బంగారం కూడా అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే.

# కాళేశ్వరంపై కీలక భేటీ

### ఎన్డీఎస్ఏ నివేదికపై సీఎం రేవంత్ ఆరా

కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఏమేం సిఫారసులున్నాయి.. ప్రభుత్వం తదుపరి చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. శనివారం సాయంత్రం సచివాలయంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఆయన చర్చలు జరిపారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు కుంగిపోవటంతో, తాత్కాలికంగా చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై ఇటీవల ఎన్డీఎస్ఏ



రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర నివేదిక ఇచ్చింది. ఈ నివేదికలో ఉన్న ముఖ్యమైన అంశాలు, సిఫారసులన్నింటినీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎంతో పాటు మంత్రులకు వివరించారు. 2019లోనే బ్యారేజీలకు ప్రమాదం ఉన్నట్లు తేలిందని, రిపేర్లు, పునరుద్ధరణ చర్యలు చేపట్టినా ప్రాజెక్టుకు ముప్పు ఉండదని తోసిపుచ్చలేమని ఎన్డీఎస్ఏ అందులో స్పష్టం చేసింది.

# ఫిఫ్త్ ఫేజ్‌కు అంతా రెడీ

### ముగిసిన ఎన్నికల ప్రచారం

- ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు.. 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్
- ఈ నెల 20వ తేదీన జరగనున్న ఎన్నికలు
- బరిలో నిలిచిన పలువురు ప్రముఖులు
- రాహుల్ గాంధీ, స్మృతి ఇరానీ, రాజ్‌నాథ్, ఓమర్ అబ్దుల్లా, పీయూష్ గోయల్



లోక్ సభకు మొత్తం ఏడు దశలలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే నాలుగు దశల పోలింగ్ పూర్తి అయ్యింది. తాజాగా అయిదో దశ పోలింగ్ ఈ నెల 20న జరగనుంది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆయా లోక్‌సభ స్థానాల పరిధిలో ప్రచార పర్వం ముగిసింది.. ముఖ్యంగా అత్యంత కీలమైన ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని 14 ఎంపీ స్థానాలు ఈ విడతలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎంతో చర్చనీయాంశం అయిన రాయ్‌బరేలీ, అమేథీకి కూడా ఈ దశలోనే పోలింగ్‌కి వెళ్తున్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ప్రజలు తేల్చబోతున్నారు.

### బరిలో నిలిచిన ప్రముఖులు..

రాయ్ బరేలీ నుంచి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పోటీ చేస్తుండగా, లక్నో నుంచి మూడో సారి కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పోటీ చేస్తున్నారు. అమేథీ నుంచి మరో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ పోటీలో ఉన్నారు. 2019 ఎన్నికల్లో స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ పరాజయాన్ని చవిచూశారు. అయితే, ఈ సారి మాత్రం కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారు. ఈ స్థానం నుంచి పలు పర్యాయాలుగా ఎంపీగా ఉన్న సోనియాగాంధీ, రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లడంతో రాహుల్ గాంధీ పోటీలో నిల్చున్నారు. జమ్మూకాశ్మీర్, లడఖ్‌తో పాటు ఉత్తర్ ప్రదేశ్‌లో 14 స్థానాలు, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్‌లో 07, ఒడిశాలో 05, బీహార్‌లో 05, జార్ఖండ్‌లో 03 ఎంపీ స్థానాలకు ఐదో దశలో ఎన్నికలను నిర్వహించనున్నారు.

### పోటీలో ఉన్న ప్రముఖులు వీరే..

- ఉత్తర ప్రదేశ్

అమేథీ: స్మృతి ఇరానీ (బిజెపి) కిషోరి లాల్ శర్మ (కాంగ్రెస్).

రాయ్ బరేలీ: రాహుల్ గాంధీ (కాంగ్రెస్)

లక్నో: రాజ్ నాథ్ సింగ్ (బీజేపీ)

కైసర్ గంజ్: కరణ్ భూషణ్ సింగ్ (బీజేపీ)

- బీహార్

హాజీపూర్: చిరాగ్ పాశ్వాన్ (లోక్ జనశక్తి పార్టీ రాంవిలాస్)

శరణ్: రోహిణి ఆచార్య (RJD) మరియు రాజీవ్ ప్రతాప్ రూడీ (BJP)

ముజఫర్ పూర్: రాజ్ భూషణ్ చౌదరి (బీజేపీ)

- మహారాష్ట్ర

ముంబై నార్త్: పీయూష్ గోయల్ (బీజేపీ)

ముంబై నార్త్‌వెస్ట్: రవీంద్ర దత్తారం వైకర్ (శివసేన)

ముంబై సౌత్: అరవింద్ సావంత్

ముంబై ఉత్తరమధ్య: ఉజ్వల్ నికమ్ (బిజెపి) మరియు వర్ష గైక్వాడ్ (కాంగ్రెస్)

సంక్షేమం: డాక్టర్ శ్రీకాంత్ షిండే (శివసేన)

- జమ్మూ కాశ్మీర్

బారాముల్లా: ఒమర్ అబ్దుల్లా (JK నేషనల్ కాన్ఫరెన్స్)

- జార్ఖండ్

చత్ర: కృష్ణ నంద్ త్రిపాఠి (కాంగ్రెస్)

# సిట్.. ఎంక్వైరీ షురూ

- అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో విచారణ షురూ
- ఈసీ ఆదేశాలతో ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వం
- 14 మందితో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటు
- తాడిపత్రి, తిరుపతి, పల్నాడు, మాచర్ల, జమ్మలమడుగు, నరసరావుపేట, చంద్రగిరిలో సిట్ బృందాలు
- ఘర్షణలపై వివరాల సేకరణ




ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల రోజు, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ ఎంక్వైరీ మొదలు పెట్టేసింది. సీనియర్ ఐపీఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో 14 మంది సభ్యుల గల బృందం ఏర్పాటు అయ్యింది. ఇప్పటికే డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను సిట్ చీఫ్ వినీత్ కలిశారు. ఏయే అంశాలపై దర్యాప్తు చేయాలన్న దానిపై డీటేల్స్ తీసుకున్నారు.

### ఐజీ వినీత్ నేతృత్వం..

కాగా, ఐపీఎస్ అధికారి ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలో ఈ సిట్ పని చేయనున్నది. సిట్ సభ్యులుగా ఏసీబీ ఎస్పీ రమాదేవి, ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌమ్యలత, ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి, సీఐడీ డీఎస్పీ పి. శ్రీనివాసులు, ఏసీబీ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, ఏసీబీ డీఎస్పీ రవి మనోహర, ఇన్ స్పెక్టర్లు భూషణం, కె. వెంకట్ రావు, రామకృష్ణ, జీఐ శ్రీనివాస్, మోయిన్, ఎన్. ప్రభాకర్ రావు, శివప్రసాద్ ఉన్నారు సీఈసీ ఆదేశాలతో ఏపీ ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నికల తరువాత జరిగిన హింసాత్మక సంఘటనలపై సిట్ విచారణ జరపనున్నది. రెండురోజుల్లో ఈసీకి సిట్ నివేదిక ఇవ్వనున్నది.

### సిట్‌లో 14 మంది సభ్యులు

శనివారం ఉదయం నుంచి సిట్ చీఫ్ వినీత్ నేతృత్వంలో 14 మంది సభ్యులు నాలుగు టీమ్‌గా ఏర్పడ్డా యి. ఆయా టీమ్‌లు అనంపురంలోని తాడిపత్రి, తిరుపతిలోని చంద్రగిరి, పల్నాడులోని మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాల్లోని పర్యటిస్తున్నాయి. అల్లర్ల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లు, డీటేల్స్‌ను తొలుత పరిశీలించాయి. గురజాల నియోజకవర్గంలో వందకు పైగా కేసులు, 192 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. నరసరావుపేట నియోజకవర్గంలో 20 పైగా కేసు, 60 మంది నిందితులను గుర్తించారు. వీలైతే కొన్ని సెక్షన్లు కూడా జోడించే అవకాశం ఉందని అంటున్నారు కొంతమంది అధికారులు. బాధితులైన కొందరు పోలీసులు, రాజకీయ పార్టీల కార్యకర్తల నుంచి సమాచారం తీసుకోనున్నారు. లభించిన ఆధారాలతో ప్రాథమిక నివేదికను ఎన్నికల సంఘానికి ఆదివారం ఇవ్వనుంది సిట్.

### అల్లర్లతో సంబంధం ఉన్న లీడర్ల అరెస్టు..

ఇదిలావుండగా అల్లర్లతో సంబంధ ఉన్న కొందరు రాజకీయ నేతలను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపైనా చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందంటున్నాయి పోలీస్ వర్గాలు. సిట్ ఇచ్చే ప్రాథమిక నివేదిక పరిశీలించాక ముందుకు ఎలా వెళ్లాలనేది ఎన్నికల సంఘం కీలక సూచనలు ఇవ్వనుంది. ఇంకా లోతుగా విచారణ చేస్తారా? ప్రాథమిక నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

# కోటపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ దొబ్బల సంపత్ కి ఆర్థిక చేయూత

### –కోటపల్లి యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ ను పరామర్శించిన చెన్నూర్ పీసీసీ సభ్యులు నూకల రమేష్





మన సాక్షి గొంతుక మే 18(చెన్నూర్)

కోటపల్లి మండలం లక్ష్మిపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రసిడెంట్ దొబ్బల సంపత్ ఇటీవల చెన్నూర్ లో బైక్ ర్యాలీలో పాలుగొని, ఇంటికి వెళుతున్న క్రమంలో చీకటిలో ఎడ్ల బండిని బైక్ డీకోని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సంపత్ మోకాలు విరిగింది. తల కు తీవ్ర గాయం అయింది.హాస్పిటలో 4 లక్షలు ఖర్చు అయినా ఈ విషయం తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను సంపత్ ను పరామర్శించి.సంపత్ వాళ్ళ అమ్మకి తమవంతు ఆర్థిక సహాయం చేసిన,కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ పీసీసీ సభ్యులు నూకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మ రాజమల్లు గౌడ్,చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ లు రెవెల్లి శ్రీకాంత్, ఎండీ నాయుమ్,శ్రవణ్ మరియు తదితరులు పాలుగోన్నారు.

# నాలాలో కూరుకుపోయిన డీసెల్టింగ్ పూర్తిగా తీయాలి

### దమ్మాయి గూడ మున్సిపల్ కమిషనర్ రాజా మల్లయ్యకు వినతి పత్రం అందజేస్తున్న భవాని నగర్ కాలనీవాసులు



మన సాక్షి గొంతుక మే 18 కీసర మండలం:

కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిదో వార్డులో ఉన్న నాలా నాలుగు చినుకులు పడగానే పూర్తిగా చెత్తాచెదారం పైపులు వద్ద జమ కావడంతో పూర్తిగా నీరు రోడ్డుపైకి ఇళ్లల్లోకి వచ్చి అధ్వానంగా తయారైతుందని స్థానికులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా డిసేల్టింగ్ చేసినప్పటికీ కూడా తూర్పు మంత్రంగా చేసి సెల్ట్ వర్క్ పూర్తిగా చేయకుండానే వదిలేశారని ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాలాలో పేరుకుపోయిన సిల్ట్ ను పూర్తిగా తీసేసి పక్కకు తీసి డంపింగ్ చేయాలని స్థానిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు రాగానే పేరుకుపోయిన డిసెల్టింగ్ తో చాలా ఇబ్బంది అవుతుందని ఇప్పటికైనా రాజకీయ నాయకులు మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గతంలో ఎప్పుడో వేసిన చిన్న పైపులను తీసివేసి పెద్ద పైపులు వేసి నీరు చెత్తాచెదారం ఆగకుండా చూడాలని వాపోతున్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి





మన సాక్షి గుంతక మే 18 ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 6 గంటలకు సుప్రభాతం 7.15 విగ్నేశ్వర పూజ 9గంటలకు102 కలశాలతో పంచామృతాభిషేకం 10 గంటలకు 102 మందు వాసవి మహిళలచే కుంకుమార్చన 11 గంటలకు వాసవి యజ్ఞం అనంతరం హారతి మంత్రపుష్పం మహా ప్రసాదం (అన్నదానం ) నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వాసవి మహిళలు సతీ సమేతంగా విచ్చేసి ఉదయం నుండి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం మొత్తం పట్టు చీరలతో అలంకరించి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు1500 మంది ఆర్య వైశ్య సంఘం నాయకులు సభ్యులు వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చేదేళ్ల వెంకటేశ్వర్లు కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ఆర్యవైశ్య సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పానుగంటి మల్లయ్య పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు నీలా పాండరయ్య వాసవి క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ లకుమారపు మల్లయ్య సుకన్య అర్థం రమేష్ వాము అధ్యక్ష కార్యదర్శకోషాధికారులు చిదేళ్ల శ్రీదేవి సముద్రాల రేణుక పందిరి జ్యోతి

మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి రజిని సముద్రాల దివ్య గోవింద్ శైలజ వాసవి క్లబ్ అధ్యక్ష కోశాధికారులు నీలా బిక్షమయ్య అతూకురి ఆంజనేయులు వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి తోనుకునూరి విజయ మంచికంటి పద్మ కుంచకూరి శిరీష ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు షీలా వెంకన్న నీలా రవికుమార్ బికుమాళ్ళ లక్ష్మీనారాయణ ఇమ్మడి భద్రయ్య సహాయ కార్యదర్శులు గట్టు మోహనయ్య సముద్రాల సహదేవుడు సభ్యులు నేలాంటి కిరణ్ ఉప్పల శ్రీనివాసులు వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు నీల సంజీవ్ కుమార్ ఆలంపల్లి పద్మ %పూజ% బెల్దే మాధవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ధరణి,ప్రజావాణి,మీ-సేవ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు.అలాగే ధరణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.మీ-సేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో ప్రతిరోజూ ఈ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై నివేదికను సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య,వెంకన్న,ఈడీఎం దుర్గారావు,సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించాలి


### – సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలి
### – ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/హైదరాబాద్:



సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమిస్తూ,సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ అన్నారు.శనివారం హైదరాబాద్ లో జరిగిన మీడియా సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ పాల్గొని,మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదు,సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తుదారులు వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా,30 రోజులలో ఇవ్వవలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచిన ఎలాంటి సమాచారం ఇవ్వక పోతే,సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ కూడా సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్నారు.ప్రభుత్వం వెంటనే కమిషనర్లను నియమించాలని,సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి,ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు నమిండ్ల హరీష్,అక్కెల్లి పవన్ కళ్యాణ్,స్ఫూర్తి,సంధ్య,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కాలనీలో చోరీకి యత్నం



మన సాక్షి గొంతుక మే 18 ప్రతినిధి తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్ వాసవి కాలనీలో ఉండే వాస కోటేశ్వర్ ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు దొంగతనానికి యత్నించారు. శనివారం పనిమనిషి ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని చూసి కోటేశ్వర్ సమీప బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు తనిఖీ చేసి దొంగలు బీరువా కబోర్డ్ తెరిచి బట్టలు చిందర వందర చేసి చోరీకి యత్నించారని, ఎలాంటి నగదు, బంగారం చోరీ కాలేదని తెలిపారు.

# అభిగౌడ్ ఇంట్లో భోజనం చేసి వెళ్లిన ఎమ్మెల్సీ,ఎన్.ఎస్. యూ. ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం,జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్.ఎల్.సి మరియు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ,తీన్మార్ మల్లన్న మరియు ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్ భవాని రెడ్డి.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న అలుపెరగని పోరాటం చేసారని ప్రజల పక్షాన, నిరుద్యోగుల పక్షాన అందరికి కోసం పోరాడే వ్యక్తి అని తెలిపారు.వారిని గెలుపించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు.ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఎన్.ఎస్.యూ.ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలివేరు అభిగౌడ్ ఆతిధ్యం ను స్వీకరించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళనం అనంతరం అభిగౌడ్ ఇంటికి వెళ్లి భోజనం ను స్వీకరించారు.ఈ సంధర్బంగా అభిగౌడ్ మాట్లాడుతూ మా అన్న నా నాయకుడు నేను ప్రాణంగా ఆరాధించే వ్యక్తి మా ఇంటికి వచ్చి మా కుటుంబ పరిస్తుతులు తెలుసుకొని నాకు నా కుటుంబానికి భరోసా ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది.మాకు ఏ కష్టం వచ్చినా తోడుగా నిలబడతా అని చెప్పడమే కాకుండా మా ఎదుగుదలకు కృషి చేస్తా చేస్తా అని చెప్పడం చాలా ధైర్యాన్ని ఇచ్చింది పార్టీ కోసం ఇంకా కష్టపడి పనిచేయలనే తపన పెరిగిందన్నారు.గ్రాడ్యుయేట్స్ అందరూ మల్లన్న కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుంటే మన తరపున నిలబడి కొట్లాడుతాడాని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# జన్మనిచ్చిన తల్లిదండ్రుల సాక్షిగా పట్టభద్రులు మీరు వేసిన ఓటును వృధా కానివ్వను

- కేసీఆర్,కేటీఆర్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

కేసీఆర్,కేటీఆర్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని,పట్టభద్రులు మీరు వేసిన ఓటు ను వృధా కానివ్వనని ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు.శనివారం జనగామ పట్టణంలో ఓ వేడుకల మందిరంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు.సిఎం రేవంత్ రెడ్డి ని పట్టుకొని బ్లాక్ మెయిలర్ అని కేటీఆర్ అంటున్నాడని,ఎట్టిపరిస్థితుల్లో కేసీఆర్,కేటీఆర్ లను వదలం ఊచలు లెక్కపెట్టాల్సిందే అన్నారు.దొంగ ఓట్లతో గెలిచిన వ్యక్తి పల్లా అని,కోర్టులో కేసు నడుస్తుందని దోషిగా తేలుతావన్నారు.జనగామ ప్రజలకు ఎమ్మెల్యే కొమ్మూరి యేనని,పల్లా హరీష్ రావు తో చేతులు కలిపి తపాస్పల్లి నీటిని సిద్దిపేటకు తీసుకుపోతున్నారని వారికి ఓటు అడిగే హక్కు లేదన్నారు.46 జీవో ద్వారా నిరుద్యోగ చావులకు కారణమైన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి తప్పదన్నారు.కేటీఆర్ తీన్మార్ మల్లన్న ను ఓడించేందుకు నిత్యం రెండు ఫేక్ వీడియోలు తయారు చేయాలని కలలు కంటున్నారని వాటినన్నిటిని అడియాశలు చేస్తానని తెలిపారు.ప్రజల హక్కుల కోసం పోరాడితే అక్రమ కేసులు పెట్టినా తలవంచలేదన్నారు.కేసీఆర్ ను గద్దె దించే వరకు పోరాడిన వ్యక్తినని గుర్తు చేశారు.గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వందల కోట్లు ఖర్చుపెట్టి ఓడించారని ఇది అందరికీ తెలిసిన విషయమే అన్నారు.గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి కబ్జాలు,అక్రమ సంపాదన తప్ప నిరుద్యోగులు,ఉద్యోగుల బాధలు తెలియదు అన్నారు.గత ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి నాలుగు రోజులపాటు కౌంటింగ్ నిర్వహించి బోగస్ ఓట్లతో గెలిచారని మండిపడ్డారు.ప్రజల హక్కుల కోసం పోరాడుతుంటే దేశద్రోహం ఉగ్రవాదం చేసినట్లుగా నాపై అక్రమ కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ ను గద్దె దించే వరకు పోరాడుతానని చెప్పానని అదే చేసి చూపించాను అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని ఇప్పటివరకు గెలవలేదని కానీ ఈ సారి లక్ష ఓట్ల మెజారిటీ పక్కా రావాలి అన్నారు.తీన్మార్ మల్లన్న మంచోడు కాదని కేటీఆర్ విష ప్రచారం చేస్తున్నారని,ముస్లిం పేద బిడ్డను డాక్టర్ ను చదివిస్తున్నందుకా..... ఒక యాదవ బిడ్డను పై చదువుల కోసం అమెరికా లో చదివిస్తున్నందుకా..వందల మందికి ఉచిత ఆపరేషన్స్ చేయించినందుకా అని ప్రశ్నించారు.బారాస ప్రభుత్వం పేదలకు సేవ కాదుగదా ప్రగతి భవన్ గేటును కూడా ముట్టనివ్వలేదని,ప్రజలు వారికి తగిన బుద్ధి ఓటుతో చెప్పారన్నారు.జన్మనిచ్చిన తల్లిదండ్రుల సాక్షిగా పట్టభద్రులు వేసిన ఓటును వృధా కానివ్వను అన్నారు.

## 12 వేల ఓట్ల మెజార్టీ ఇవ్వాలి:కొమ్మూరి





జనగామ డివిజన్ లో పట్టభద్రుల ఓట్లు 14,886 ఓట్లు ఉండగా తీన్మార్ మల్లన్న కు 12 వేల ఓట్లు వేసి మెజారిటీ గా ఇవ్వాలని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.నియంత పాలన పోయింది ప్రజా పాలన మొదలైందిన్నారు.ప్రజా పాలనలో విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నామని తను విద్య కోసం తన స్వంత 14 ఎకరాల భూమిని పాఠశాలకు బహుకరించినట్లు గుర్తు చేశారు.విద్యా వ్యవస్థ బాగుపడితే ప్రజలు బాగుపడతారని,విద్యావంతుడైన తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ,ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేసి భారీ మెజార్టీ మల్లన్న కు ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఈ నెల 27వ తేదీన జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శనివారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు,పీఓలు,ఏపీఓలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఓటర్లు (23,419) మంది ఉన్నారన్నారు.ఇందులో పురుష ఓటర్లు (14,915) మంది ఉండగా,మహిళా ఓటర్లు (8,503) మంది కాగా,ఇతరులు ఒకటిగా నమోదైనట్లు తెలిపారు.ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను జనగామ,ఘనపూర్ (స్టేషన్) డివిజన్ ల పరిధిలో (27) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు.పోలింగ్ కు రెండు రోజుల ముందు (ఈ నెల 25వ) తేదీన సెక్టార్ అధికారులు పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పర్యవేక్షించాలని ఆదేశించారు.అలాగే పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు,విద్యుత్, ఫర్నీచర్,తదితర మౌలిక వసతులను సరిచూసుకోవాలన్నారు.పోలింగ్ రోజున (ఈ నెల 27)న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నట్లు పేర్కొన్నారు.పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని,ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్ తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,ఎన్నికల నియమనిబంధనలను పాటించాలని అధికారులకు సూచించారు.పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరుగుతుందని,కలెక్టర్ కార్యాలయంలోనే ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని,పోస్టల్ బ్యాలెట్ లను స్వీకరిస్తామని తెలిపారు.అంతకుముందు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు,పీఓలు,ఏపీఓలు, ఓపీఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారులు,జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,జనగామ,ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు దేవరాయి కొమరయ్య,డీఎస్.వెంకన్న,సెక్టార్ అధికారులు,పీఓలు,ఏపీఓలు,ఓపీఓలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని శ్రీ నగేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సీతారామచంద్ర స్వామి దేవాలయము వార్షికోత్సవ సందర్భంగా,శనివారం శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉదయం అష్టోత్తర శత కలశాలతో పంచామృత విశేష సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి స్వామివారికి అభిషేకం అనంతరం,విశేష అలంకరణ తదుపరి సువర్ణ పుష్పార్చన కుంకుమార్చనలు పారాయణం "హోమము "తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్టు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- ప్రశాంతంగా పరీక్ష జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలిలి
- టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జూన్ 9న జరగనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు అధికారులందరూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు.శనివారం నాడు, గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు,సీపీలు,ఎస్పీలు, డీసీపీ,ఏసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),డీఎస్ఓ పింకేశ్ కుమార్, ఏసీపీ,పీఎస్ఓ అంకిత్ కుమార్ శంక్వార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పరీక్ష ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు,ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించాలని పేర్కొన్నారు.తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని,ఈ మేరకు సీసీ కెమెరాలను అమర్చాలని సూచించారు. సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు.ఓఎంఆర్ షీట్లు,ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్ క్వార్టర్లలో తగిన బందోబస్తు మధ్య ఉంచాలని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాలకు వాటిని పోలీసు ఎస్కార్ట్ తో వాహనాల ద్వారా అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్లాలని,సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు.జూన్ 9 న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని,అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు.పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రతా సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు.పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్,పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు.రీజనల్ కోఆర్డినేటర్స్,చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ.. జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో జిల్లాలో (14) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే మొత్తం (3697) మంది అభ్యర్థులు గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు.అదే విధంగా పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉండే జిరాక్స్ సెంటర్లను మూసివేయలన్నారు.పరీక్ష కేంద్రాల్లో తాగునీరు,విద్యుత్,ఫర్నీచర్, టాయిలెట్స్ తదితర మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ (జనగామ) కొమురయ్య,జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్,రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య,డీఈఓ రాము,వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్బే సమయం పెంచటం లే..



హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ సమయంలో ఎలాంటి మార్పు లేదని సంబంధిత అధికారులు స్పష్టం చేశారు. తాజాగా మెట్రో సమయాన్ని పొడిగిస్తూ.. రాత్రి 11.45 గంటలకు మెట్రో రైలు నడుస్తుందన్న వార్తలను తోసిపుచ్చింది. అలాగే ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకు తొలి మెట్రో ప్రారంభం కానుందన్న వార్త కూడా ఫేక్ అని కొట్టిపారేశారు. మెట్రో రైళ్లు యథావిధిగా ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నడుస్తాయని స్పష్టం చేశారు.ఈ కొత్త సమయాలను అమలు చేయడం లేదని . ప్రతి శుక్రవారం రాత్రి 11.45 గంటల వరకు, ప్రతి సోమవారం ఉదయం 5.30 గంటలకు మెట్రో రైళ్ల రాకపోకలను కేవలం పరిశీలించామన్నారు. దీనిపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రయాణికుల రాకపోకలు, రైళ్లు, ట్రాక్‌ల నిర్వహణపై మాత్రమే పరిశీలన జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రయాణికులు అనవసర గందరగోళానికి గురికావద్దని సూచించారు.







# 9వ వార్డులో మున్సిపల్ మోరి,బోరింగ్ ధ్వంసం

**సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కాలని వాసుల డిమాండ్**

**త్రాగునీరు లేక మురుగు నీరుతో ఇబ్బందులు పడుతున్న వైనం**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని 9వ వార్డులో దౌర్జన్యంగా మున్సిపల్ బోరింగ్ మరియు మోరి ధ్వంసం చేసిన సంఘటన జరిగింది.వివరాల్లోకి వెళితే జనగామ మున్సిపాలిటీకి చెందిన 9 వార్డులో గల బోరింగ్ మరియు మోరిని కాలనీకి చెందిన నీల వెంకటేష్,నీల ఆనందులు దౌర్జన్యంగా జెసిబి తో ధ్వంసం చేశారని కాలనీవాసులు తెలిపారు.ఈ ధ్వంసం వలన కాలనీ ప్రజలకు బోరింగ్ నీరు లేక,మోరీ ధ్వంసం కావడం వలన మురుగునీరు చేరడం వల్ల దుర్గంధం ఏర్పడుతుందని ఆవేదనం వ్యక్తం చేశారు.ఈ సంఘటన పై జనగామ మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని,సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కాలని వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించిన పిఆర్టియు టిఎస్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పిఆర్.టియు టిఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతిలో జనగామ జిల్లాలోని అన్ని పాఠశాలలో 10/10 జి పి ఎ వి సాధించిన విద్యార్థులను అందరినీ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల బచ్చన్నపేట,పెంబర్తి పాఠశాలలోని 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులు చెరుకు మనివర్ధన్ మరియు ముల్క రాహుల్ లను ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మరియు విద్యార్థులు అభినందించారు.

## మురుగు.. రోడ్లపై పరుగు

**- ఆరు నెలలుగా పొంగి పొర్లుతున్న డ్రైనేజీ**

**- మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దనే సమస్య ఉంటే ఎలా అంటున్న ప్రజలు**

**- దుర్వాసన, దోమల బెడదతో స్థానికుల ఇక్కట్లు**

**- మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలంటున్న పరిసర ప్రాంత ప్రజలు**

మనసాక్షి గొంతుక కొత్తూరు ప్రతినిధి:-



కొత్తూరు మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దనే మురుగునీటి పారుదల వ్యవస్థ అధ్వానంగా వుంది.ఆరు నెలలుగా డ్రైనేజీ సరిగా లేకపోవడంతో,నివాస ప్రాంతాలలో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతున్నది.దీంతో మురుగు వాసనతోపాటు దోమలు పెరిగిపోయి స్థానికులు మలేరియా,డెంగ్యూ జ్వరాల బారిన పడుతున్నారు. మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలకు తొలగనున్న అడ్డంకులు




**ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి**

మన సాక్షిగొంతుక జనగామ జిల్లా

జనగామ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023, 24 సంవత్సరానికి 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పి ఆర్ టి యు టి ఎస్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు కొల్ల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోతంరెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బీరెల్లి కమలాకర్ రావు ,పెద్ది వెంకట నారాయణ గౌడ్ వసంత మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఎంఈఓ భగవాన్ , డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు, మండల టాపర్స్ కు, 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 170 మందికి ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కార అవార్డులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు సంబంధించి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని త్వరలోనే మల్టీజోన్ 2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు, స్కూల్ అసిస్టెంట్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పదోన్నతులు,పండిట్స్ పదోన్నతులు మరియు బదిలీలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు విద్యార్థుల ఉపాధ్యాయుల కృషి ఫలితంగా జనగామ జిల్లా రాష్ట్రంలో నాలుగవ స్థానం సాధించడం గర్వకారణం అని తెలియజేశారు.

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల పరిష్కారం మరియు బదిలీలు పదోన్నతులు సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జనగామ జిల్లా శాఖ ఎప్పుడు ముందుంటుందని , విద్యార్థులు క్రమశిక్షణతో చదివి వారి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి , పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక సంపాదకులు పసునూరి సోమరాజు , రాష్ట్ర బాధ్యులు ఐ వెంకటరెడ్డి, పి యాదగిరి, రాజా సురేందర్ రెడ్డి, పుల్లారెడ్డి, మిరియాల రమేష్ ,దోసపాటి శ్రీనివాస్ , జే అంజిరెడ్డి, రామచంద్రం, ఆంజనేయులు మరియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, సంతోష్ కుమార్, నరసింహులు, అనిల్ కుమార్, శ్రవణ్, సంతోష్ కుమార్, ప్రమోద్ రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, బికోజి సీతారామయ్య, సురేష్ రెడ్డి మరియు ప్రాథమిక సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులు చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలి

**ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**

**సాఫీగా సాగిన కొత్తూరు మండల సర్వసభ్య సమావేశం.**



మన సాక్షి గొంతుక /కొత్తూరుప్రతినిధి:-

అధికారులు చొరవ తీసుకొని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ముఖ్యంగా విద్యుత్,తాగునీరు తదితర సమస్యలు ఉన్నాయని చెప్పారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం మండలానికి రూ. 19 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. సర్పంచులు లేనందున అధికారులు చొరవ తీసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తనకు చెప్పాలన్నారు.తన సొంత నిధులైన సరే వెచ్చించి పాఠశాలలో వసతులు కల్పిస్తానని ఎంపీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభలింగం నాయక్,ఎమ్మార్వో రవీందర్ రెడ్డి,ఎంపీడీవో అరుంధతి, ఎంపీటీసీలు రవీందర్ రెడ్డి, జంగగళ్ళ కృష్ణయ్య,దేశాల అంజమ్మ,డాకి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మరియు ప్రయివేట్ ఐటిఐలలో అడ్మిషన్లు ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేట్ ఐటిఐలలో ఏప్రిల్ 16 నుండి మొదటివిడుత అడ్మిషన్లు ప్రారంభము అయ్యాయి అని తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ ఐటిఐల సంఘము రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పిల్లలమఱ్ఱి వెంకటేశం తెలిపారు.మొదటి విడుత అడ్మిషన్లకు జూన్ 10 చివరి తేదని తెలిపారు.రాష్ట్రములోని అన్ని ప్రభుత్వ మరియు ప్రయివేట్ ఐటిఐలకు ఒక దరఖాస్తు సరిపోతుందని,దరఖాస్తు చేయడానికిగాను రూ.100/- రుసుము చెల్లించాలని తెలిపారు.ఐటిఐకి దరఖాస్తు చేసుకోవడానికి గాను పదవ తరగతి మెమో,కులము ధ్రువీకరణ,స్టడీసర్టిఫికెట్స్,ఫోటో మరియు మొబైల్ ఫోన్ నంబర్,ఇమెయిల్ ఐడి తప్పనిసరి అని తెలిపారు.మొబైల్ ఫోన్నంబర్ %ఒడ% ఇమెయిల్ ఇది ఐటిఐ అడ్మిషన్ తరువాత కోర్సు పూర్తి అయ్యే వరకు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఐటీఐ పూర్తి అయినా తరువాత విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు వున్నాయని,అదే విధంగాఉన్నత చదువులు చదివే అవకాశాలు వున్నాయి అని తెలిపారు.విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్నివినియోగించు కొని,ఐటిఐ లో అడ్మిషన్ పొంది,ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని కోరారు.జనగామ జిల్లాలో మొత్తం 7 ప్రయివేట్ ఐటిఐలు వున్నాయి అని,జనగామలో 3 ఐటిఐలు,ఘనపూర్ స్టేషన్ లో 2 ఐటిఐలు,పాలకుర్తిలో 1 ఐటిఐ మరియు బచ్చన్నపేటలో 1 ఐటిఐ వున్నాయి అనితెలిపారు.ఈ కార్యక్రమములో సి.హెచ్ చెన్నయ్య,బి.శ్రీమాన్ నారాయణ,జి.వెంకటేశ్వర్లు,టి.సోమశేఖర్,పి.సాయివైష్ణవ్,సి.హెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.








# నార్సింగిలో మున్సిపాలిటీలో అవిశ్వాసం...

- నార్సింగి లో నెగ్గిన కాంగ్రెస్ పార్టీ...
- నార్సింగీ మునిసిపల్ కార్పొరేషన్ లో ఛైర్మన్ రేఖా యాదగిరి పై నెగ్గిన అవిశ్వాసం.
- ఛైర్మన్ రేఖా యాదగిరి కి వ్యతిరేకంగా చేతులు లేపిన 14 మంది కోరం సభ్యులు.
-శంషాబాద్ మునిసిపాలిటీనికాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది ?

మన సాక్షి గొంతుక/ తెలంగాణ బ్యూరో

నార్సింగీ మునిసిపల్ కార్పొరేషన్ పరిది లో మున్సిపల్ బి ఆర్ ఎస్ ఛైర్మన్ రేఖా యాదగిరి, వైయస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ పై గత నెల ఏప్రిల్ 18న 12 మంది ఆవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ఆదేశాల మేరకు ఆర్ జిఓ వెంకట్ రెడ్డి నార్సింగి మున్సిపల్ కార్యాలయం లో అవిశ్వాస తిర్మానం జరిగింది.నార్సింగి మున్సిపాలిటీ లో మొత్తం 18 మంది కౌన్సిలర్ లు ఉన్నారు. ని 14 మంది కౌన్సిలర్ లు హాజరయ్యారు. అందరు సమిష్టి గా కలిసి కాంగ్రెస్ పార్టీ తరపునా మద్దతు తెలుపుతు 14 మంది కౌన్సిలర్ లు చేతులు లేపి 14 మంది సభ్యులు మద్దతు తెలిపారు. ఓడిపోతామని తెలిసి అవిశ్వాస తీర్మానానికి రాని ఛైర్మన్ రేఖా యాదగిరి వర్గం. క్యా%శీ%ప్ నుండీ నెరుగ వచ్చిన 10 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు ఇద్దరు బి జె పి కౌన్సిలర్ లు మరో ఇద్దరు ఇతర పార్టీ కౌన్సిలర్ లు ఆవిశ్వాస ని కి మద్దతు గా ఒట్లు వేసి మద్దత్తు తేలిపారు. నలుగురు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ లు హాజరై ఛైర్మన్ రేఖా యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్ లు తమ స్థాన ని కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆవిశ్వాస తీర్మానం నెగ్గినట్లుగా ఆర్ జీ ఓ వెంకటరెడ్డి తేలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆతిత్వరలో ఛైర్మన్ మరియూ వైయస్ ఛైర్మన్ ఎన్నికలు ఉంటాయని ఆర్ జి ఓ తేలిపారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గం – నార్సింగి మున్సిపాలిటీ

నార్సింగి మున్సిపాలిటీ లోని బిఆర్ ఎస్ పార్టీ చెందిన ఛైర్మన్ ,వైస్ ఛైర్మన్ లను అవిశ్వాస తీర్మానంతో గద్దె దించి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ని ఛైర్మన్ గా ఎన్నుకోగా కౌన్సిలర్ విజయ్ బాబు గారిని వైస్ ఛైర్మన్ గా రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి మరియు టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ గారి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజేంద్ర నగర్ నియోజకవర్గంలో ప్రతి చోట కాంగ్రెస్ పార్టీ జెండా ఉంటుంది, ఈ నెల 24 బండ్లగూడ జగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాగ్రెస్ పార్టీ కైవసం చేస్తుంది అలాగే కచ్చితంగా శంషాబాద్ మున్సిపల్, శంషాబాద్ మండల్ లో కాంగ్రెస్ పార్టీ కైవసం చేస్తుంది అన్నారు. ఇక నుండి ప్రజలకోసం కాంగ్రెస్ పార్టీ పనిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, పథకాలను ప్రజలు పొందేవిధంగా చేస్తాము అన్నారు.

# శిఖం భూమిలో నిర్మించిన వాటర్ షెడ్ ను తొలగించాలి

## మున్సిపల్ కమిషనర్ కు కొత్తూరు తండావాసుల ఫిర్యాదు





కొత్తూరు మే 18 (మన సాక్షి గొంతుక )

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండా పరిసర ప్రాంతాల్లో గల సర్వోని కుంట శిఖం భూమిలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారని తండావాసులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి శనివారం ఫిర్యాదు చేశారు.ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మించిన వాటర్ ఫిల్టర్ ను వెంటనే అక్కడ నుంచి తొలగించాలని వారు కోరారు.చెరువు శిఖం భూమి సర్వే నెంబర్ 83 లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే కాకుండా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 66 లో కూడా ఆక్రమణలు వెలిశాయన్నారు. వాటన్నింటిని వెంటనే తొలగించాలని,తండా నుంచి వచ్చే డ్రైనేజీ నీరు కూడా ప్రభుత్వ భూమిలోనే నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఫిర్యాదు చేసిన వారిలో రెడ్యా నాయక్,రాజు నాయక్, బాలు నాయక్,దేవుల నాయక్, రమేష్ నాయక్,సోమ్లా నాయక్,రవి నాయక్, సురేందర్ నాయక్,గోపాల్ నాయక్,బాబు నాయక్, రవీందర్ నాయక్ ఉన్నారు.





# పలు కుటుంబాలకు అండగా నిలిచిన జంగిటి విద్యానాథ్



మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, చిన్న రామ చర్ల గ్రామంలో గత ఐదు రోజుల క్రితం అకాల వర్షానికి, గాలి దుమరం వల్ల ఇల్లు కూలిపోయి, రేకులు కొట్టుకుపోయి, ఇబ్బందులకు గురైన పలు కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అండగా నిలిచారు. జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు , సుమారు 10 కుటుంబాలకు 25 కిలోల బియ్యం చొప్పున వారికి అందించారు. రానున్న రోజుల్లో ఆ కుటుంబాలకు అండగా నిలుస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్న రామచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రే నరేష్, యువజన నాయకులు కళ్లెం రమేష్, చింతల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.





# విద్య కోసం భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి కొమ్మూరి

## తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

కేసీఆర్,కేటీఆర్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని,పట్టభద్రులు మీరు వేసిన ఓటు ను వృధా కానివ్వనని ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు.శనివారం జనగామ పట్టణంలో ఓ వేడుకల మందిరంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ని పట్టుకొని బ్లాక్ మెయిలర్ అనికేటీఆర్అంటున్నాడని,ఎట్టిపరిస్థితుల్లో కేసీఆర్,కేటీఆర్ లను వదలం ఊచలు లెక్కపెట్టాల్సిందే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ జనగామ డివిజన్ లో పట్టభద్రుల ఓట్లు 14,886 ఓట్లు ఉండగా తీన్మార్ మల్లన్న కు 12 వేల ఓట్లు వేసి మెజారిటీ గా ఇవ్వాలని అన్నారు.నియంత పాలన పోయింది ప్రజా పాలన మొదలైందిన్నారు.ప్రజా పాలనలో విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నామని, విద్య కోసం మాజీ ఎమ్మెల్యే , కొమ్మూరి ప్రతాప్ రెడ్డి స్వంత 14 ఎకరాల భూమిని పాఠశాలకు బహుకరించినట్లు గుర్తు చేశారు.విద్యా వ్యవస్థ బాగుపడితే ప్రజలుబాగుపడతారని,విద్యావంతుడైన తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ,ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేసి భారీ మెజార్టీ మల్లన్న కు ఇవ్వాలని కోరారు.







# కన్నప్పలో చందమామ

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పపై అంచనాలు రోజురోజుకు ఓ రేంజ్ లో పెరిగిపోతున్నాయి.. డైలాగ్ కింగ్ మంచు మోహన్ బాబు అత్యంత భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాలో నార్త్ నుంచి సౌత్ వరకు పలువురు స్టార్స్ భాగమవుతున్నారు. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ తోపాటు చాలా మంది అగ్ర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో కన్నప్ప చిత్రంపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక వరుస అప్డేట్స్ వస్తుండడంతో కన్నప్ప ప్రాజెక్ట్ ట్రెండింగ్ లోనే ఉంటోంది. ఇటీవల అక్షయ్ షూటింగ్ పూర్తవ్వడం, ఆ తర్వాత ప్రభాస్ సెట్స్ లోకి ఎంట్రీ ఇవ్వడం, టీజర్ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయడం.. ఇలా అప్డేట్స్ తో కన్నప్ప కోసం చర్చ జరుగుతూనే ఉంది. తాజా కన్నప్ప మూవీ మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో పార్వతి పాత్రలో స్టార్ హీరోయిన్ నయనతార కనిపించనుందని అప్పట్లో వార్తలు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఆమె నటించడం లేదని తెలిసింది. ఆమె ప్లేస్ లో టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ ను తీసుకున్నారంటూ ఊహాగానాలు వినిపించాయి. ఇప్పుడు కన్నప్ప చిత్రంలో కాజల్ కీలక పాత్ర పోషిస్తుందని మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. కానీ ఆమె ఏ పాత్రలో కనిపిస్తుందన్న విషయం మాత్రం బయటపెట్టలేదు.



# లిప్ లాక్‌కి ఓకే..

కీర్తి సురేష్..

కీర్తి సురేష్ అలియాస్ మహానటి ఛేంజోవర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. మడికట్టుకుని కూర్చుంటే పనవ్వదని ఆలస్యంగా గ్రహించినా కొత్త కమిట్ మెంట్లతో ఆ గ్యాప్ ని వీలైనంత త్వరగా ఫుల్ ఫిల్ చేసే పనిలో పడింది. కొత్తగా ఏ సినిమాలు కమిట్ అయినా! అన్నింటికి సై అంటూ ముందుకెళ్లిపోతుంది. 'సర్కారు వారి పాట'తో ఆ సంగతి అందరికీ అర్థమైంది. ఇదే సమయంలో బాలీవుడ్‌లో అవకాశాలు రావడంతో అక్కడకి తగ్గట్టు అమ్మడు మౌల్డ్ అవుతుంది. ప్రస్తుతం వరుణ్ ధావన్ తో కలిసి 'బేబి జాన్' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కీర్తి - వరుణ్ తో ఇంటిమేట్ సన్నివేశాలు..పెదవి ముద్దుల్లోనూ చెలరేగుతుందని సమాచారం. ఘాడమైన లిప్ లాక్ దర్శకుడు తప్పనిసరిగా భావించడంతో ఎలాంటి అడ్డంకులు చెప్పకుండా ఎస్ చెప్పిందని బాలీవుడ్ లో మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఈ సన్నివేశాలు ఎంతో రియలిస్టిక్ గా ఉంటాయని... సినిమాలో హైలైట్ గాను నిలుస్తాయని సమాచారం. ఇప్పటివరకూ ఈ తరహా అటెంప్ట్ లు కీర్తి చేయలేదు. తెలుగు లో స్కిన్ షో చేసింది తప్ప! ముద్దులు..ముచ్చటకు దూరంగానే ఉంది. కానీ బాలీవుడ్ లో అలా ఉంటానంటే పనవ్వదు కాబట్టి విధానంలో కొత్త మార్పులు తీసుకొచ్చింది. ఇక స్క్రీన్ పై తొలి ముద్దును వరణ్ ధావన్‌కు ఇచ్చింది కీర్తి..

# కృతి.. టూ బోల్డ్




బాలీవుడ్‌లో కృతి సనన్ టైమ్ నడుస్తోంది. 'మిమీ' చిత్రంతో జాతీయ అవార్డ్ అందుకోవడమే గాక, ఇటీవల రెండు వరుస బ్లాక్ బస్టర్లను ఖాతాలో వేసుకుంది ఈ బ్యూటీ. తేరీ వతన్ మే ఐసా ఉల్జా జియా, క్రూ లాంటి చిత్రాలు 100 కోట్ల మైలురాయిని చేరుకున్నాయి. ఈ సినిమాల్లో కృతి నటనపై గొప్ప ప్రశంసలు కురిసాయి. ఇదే హుషారులో కృతి ఫ్యాషన్ గేమ్‌ని ఛేంజ్ చేసింది. మునుపటితో పోలిస్తే మరింత హాట్ ఫోటోషూట్లతో వెబ్ లో విరుచుకుపడుతోంది ఇటీవల కృతి షేర్ చేసిన ఓ ఫోటోషూట్ లో బోల్డ్ గా చెలరేగిపోయిందంటూ నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. కృతి క్రీమ్ కలర్ టాప్.. కాంబినేషన్ క్రీమ్ కలర్ బాటమ్ ని ధరించి దానిని లాంగ్ కోట్ తో కవరప్ చేసింది. కృతి ఈ డిజైనర్ లుక్ లో టూ బోల్డ్ గా ఉందంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ లుక్ కి తగ్గట్టే బోల్డ్ అండ్ బ్యూటిఫుల్ అంటూ సింపుల్ క్యాప్షన్ ని ఇచ్చి కృతి ట్రెండ్స్ అనే ఇన్‌స్టాలో అభిమానులు వైరల్ చేస్తున్నారు.



# మాజీ మిస్ వరల్డ్‌కి అవకాశాల్లేవ్

మానుషి చిల్లర్

మిస్ వరల్డ్ 2017 విజేతగా, మోడలింగ్ నుంచి సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మానుషి చిల్లర్, తన సినీ ప్రస్థానంలో ఇప్పటివరకు.పెద్దగా సక్సెస్ అందుకోలేకపోయింది. కానీ తన గ్లామర్ తో మాత్రం సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. హరియాణాకు చెందిన ఈ అందగత్తె 17 సంవత్సరాల తర్వాత భారత్ నుంచి మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న వ్యక్తిగా చరిత్ర సృష్టించింది. బాలీవుడ్ లో 2022లో సామ్రాట్ పృథ్వీరాజ్ సినిమాతో వెండితెరకు పరిచయం అయిన మానుషి, మొదటి సినిమాతోనే భారీ ఫ్లాప్ ఎదుర్కొంది. అక్షయ్ కుమార్ తో కలిసి నటించిన ఈ చిత్రం, ప్రేక్షకులను నిరాశపరిచింది. ఆ తరువాత, "ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ" లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నా, ఈ చిత్రమూ బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది. తెలుగు ప్రేక్షకుల ముందుకు ఆపరేషన్ వాలెంటైన్ చిత్రంతో వచ్చినా, అనుకున్న స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. వరుణ్ తేజ్ తో కలిసి చేసిన ఈ సినిమా కూడా ఆశించిన ఫలితాలను అందించలేదు. ఇక అమ్మడు సక్సెస్ ఫెయిల్యూర్ తో సంభంధం లేకుండా ముందుకు కొనసాగుతోంది. ఇక గ్లామర్ తో ఎప్పటికప్పుడు ఎట్రాక్ట్ చేస్తూనే ఉంది. రీసెంట్ గా ఇన్ స్టాగ్రామ్ లో స్టైలిష్ ఫొటోలతో ఎట్రాక్ట్ చేసింది. ఓ వైపు గ్లామర్ డోస్ మరోవైపు ట్రెడిషన్ లుక్కులో సూపర్బ్ అనేలా దర్శనమిచ్చింది. సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అవుతూ, మాజీ మిస్ వరల్డ్ కు మొదటి హిట్ ఎప్పుడు దక్కుతుందోనని అభిమానులు చర్చిస్తున్నారు. సినిమాల ఎంపికలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, నెక్ట్స్ మూవీతో సక్సెస్ సాధించాలని ఆమెకు సూచనలు వస్తున్నాయి.



# డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్

## ముఖ్యమంత్రి రేవంత్‌కు ఆహ్వానం

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను ఆదివారం నాడు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించిచబోతుంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ... ' సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు' అని చెప్పారు.